keratam.in
www.digital.keratam.in
కెరటం
డిజిటల్ విప్లవం
శుక్రవారం, 04 ఆగస్టు 2023
పేజీలు : 08

## ప్రజల పట్ల బాధ్యత ఉన్న ముఖ్యమంత్రి

# మన కేసీఆర్

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్**



ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు వారిని కాపాడటంలో బాధ్యత కలిగి ఒక సమగ్ర విధానంతో అందరినీ ఆదుకున్న గొప్ప మనసున్న నాయకుడు మన సీఎం కేసీఆర్ అని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ కొనియాడారు. ఇటీవల వరదల సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా చిగురుటాకులా వణికిపోయిన సందర్భంలో ఆయన ప్రత్యేకంగా దృష్టిపెట్టి ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా ఆదుకున్నారని అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులను, ప్రజాప్రతినిధులను, బీఆర్ఎస్ శ్రేణులను సన్నద్ధం చేస్తూ గతంలో ఎవరూ చూపనంత శ్రద్ధ చూపారని గుర్తుచేశారు. గురువారం ఆయన శాసనమండలి సమావేశాల్లో వరదల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతను గుర్తుచేస్తూ ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో ఎదుర్కొన్న పరిస్థితులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన చర్యలను ఉద్దేశించి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ.. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గోదావరి, మున్నేరు వరద ప్రవాహం మరియు వరద ముప్పు ప్రాంత ప్రజలకు ధైర్యం చెబుతూ, ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ప్రాణ నష్టం జరగకుండా ప్రభుత్వం తక్షణమే స్పందించి చేపట్టిన సహాయక చర్యల గురించి వారు ప్రస్తావించారు. అంతేకాకుండా వరద ప్రభావిత ప్రాంతాలలో ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంతో చాకచక్యంగా వ్యవహరించడం తోపాటు ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలతో భారీ ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా దోహదం పడ్డాయని అన్నారు. ప్రభుత్వ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు వరద సహాయ చర్యల్లో నిమగ్నమై ప్రజలకు ఎక్కడ ప్రాణం నష్టం జరగకుండా లోతట్టు ప్రాంతాల నుండి ప్రజలను పునరావాస కేంద్రాలకు పంపించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి అన్ని విధాలుగా సహకారం అందించడం జరిగిందని తెలియజేయడం జరిగింది. ప్రతిపక్ష నాయకులు వరదలన్నీ తగ్గుముఖం పట్టాక వచ్చి బురద రాజకీయాలు చేస్తున్నారని ప్రతిపక్షాలకు ప్రజలు కష్టాల్లో ఉన్నప్పుడు గుర్తుకురారు, కరువు పరిస్థితులు కానీ వరదలు కానీ రాజకీయ కోణంలోనే చూస్తూ మానవీయకోణాన్ని మర్చిపోయి ముంపు ప్రాంతాలలో ఉన్న ప్రజలకు కనీస సౌకర్యాలు ఉన్నాయా లేవా అనే విషయాన్ని ప్రస్తావించకుండా ఒక రాజకీయ కోణంలోనే వరదల విషయాన్ని కూడా వాడుకోవడమనేది ప్రతిపక్షాలకే చెల్లిందని అంతేకాకుండా అకాల వర్షాలతో హైదరాబాదులోని రోడ్లు లోతట్టు ప్రాంతాలు జలమయమైతే కనీసం ప్రజలకు ప్రభుత్వానికి సంక్షేమ వారధిగా పని చేసే కొన్ని పత్రికలు కూడా నిజాం నవాబుల కాలం నాటి ఎంతో చరిత్ర కలిగిన హైదరాబాద్ ప్రతిష్టను దిగజార్చే విధంగా కూడా కొన్ని పత్రికలు హైదరాబాద్ ను తక్కువ చేస్తూ తమ రాతలు రాయడం పిచ్చి చర్యగా అంతేకాకుండా మరికొన్ని ముంపు వరద ప్రభావిత ప్రాంతాలలో వరద తాకిడికి గుర్రై రోడ్లు తెగి రవాణాకు ఇబ్బంది కలగడం విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన మాట వాస్తవమే అయినా కేవలం ప్రతిపక్షాలు సోషల్ మీడియా వేదికగా సమస్యను మాత్రమే చూపుతూ మాట్లాడారే తప్ప సమస్య పరిష్కారమైన తర్వాత సమస్య పరిష్కారం గురించి మాట్లాడలేదని ఆ వైపుగా చూడలేదని కేవలం ప్రజా సమస్యని ఒకవైపు గానే చూసి వరదలను కూడా రాజకీయ పదం గడుపుకోవడానికి ప్రతిపక్షం పరిమితమైందే తప్ప ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగ మైనప్పటికీ కేంద్రం ప్రభుత్వం లోని ఎవరైతే ప్రతిపక్ష పార్టీగా చెప్పుకొని చలామణి అవుతున్నారో వరద ముంపు ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం నుండి తీసుకొచ్చిన పరిహారం ఏమిటని..? ప్రశ్నించారు. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం మినహా ఇతర రాష్ట్రాలలో వరద సంభవిస్తే హెలికాప్టర్లలో పర్యటించి మరి సమస్యను పర్యవేక్షించిన ప్రధానమంత్రి, హోం మంత్రి గారు వేలాది కోట్ల రూపాయలు పరిహారం అందించారు. మరి తెలంగాణ రాష్ట్రం మీద కక్ష సాధింపు చర్యలు ఎందుకు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రం భారతదేశంలో అంతర్భాగం కాదా..? అని ప్రశ్నించారు. అంతేకాకుండా ఖమ్మం జిల్లాలో వరదలు సంభవిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ గారు ఎంతో చాకచక్యంగా అప్పటికప్పుడు స్థానిక మంత్రి గారితో మాట్లాడి అవసరమైన ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు హెలికాప్టర్లు, మర బోట్లు స్పీడ్ బోట్లు అందజేసి ఎప్పటికప్పుడు సమస్యలను పర్యవేక్షించారన్నారు. వరదల్లో చిక్కుకున్న ప్రజల వద్దకు చేరుకోవాలని ఉన్నప్పటికీ వరద ఉధృత అధికంగా ఉండడంతో వారిని చేరుకోవడం సాధ్యం కాలేదని కానీ అధికారులు డ్రోన్ సహాయంతో వారికి భోజనం అందించారన్నారు. ప్రజల పట్ల బాధ్యత గల ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారి ఇందుకు నిదర్శనమని ఎమ్మెల్సీ మధుసూదన్ గారు అన్నారు. రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తి శ్రీ కేసీఆర్ మన తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండడం మన అదృష్టం అన్నారు. వరదలు సంభవించిన ప్రాంతాలలోమన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజాప్రతినిధులు ఇంటి సభ్యుల లాగా ప్రజలకు సేవలందించారు గాని ప్రతిపక్షం వారు మాత్రం కేవలం చుట్టం చూపు గానే వచ్చి పేపర్లో ఫోటో ఫోజులకు పరిమితమయ్యారే తప్పా క్షేత్రస్థాయిలో పనిచేయలేదని అన్నారు. వరద ప్రభావిత ప్రాంతాలలో పునరావాస కేంద్రాలతో పాటు వైద్యం శానిటేషన్ చర్యలు చేపట్టామని ఇప్పటికే వరద తగ్గుముఖం పట్టిన ప్రాంతాలలో ఇప్పుడిప్పుడే ప్రజలు వాళ్ళ సొంత ఇళ్లకు చేరుకుంటున్నారని ఇప్పటికైనా ప్రతిపక్షం నాయకులు ప్రభుత్వం మీద విమర్శలు చేయడం మానుకొని ప్రకృతి వైపరీత్యాలను అడ్డంగా చేసుకొని ప్రభుత్వం మీద బురద చల్లే అమానవీయ కోణాన్ని వదులుకొని ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవ వల్లనే ఎలాంటి ఇబ్బందుల్లేవన్నారు.